తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
ఆదివారం
27 జూలై 2025
పేజీలు : 08
Follow :

# సైనికుల త్యాగాలకు ప్రతిబింబం 'కార్గిల్ దివస్'



- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల ప్రతినిధి జూలై 26 (జనంసాక్షి) : సైనికుల త్యాగాలకు ప్రతిబింబం "కార్గిల్ దివస్" అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని బెల్లంపల్లి చౌరస్తాలో డి.సి.పి. ఎ.భాస్కర్, మంచిర్యాల ఎ.సి.పి. ప్రకాష్ లతో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి సైనికులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... కార్గిల్ దివస్ కార్యక్రమాన్ని కార్మికుల త్యాగాలకు ప్రతిబింబమని, భావితరాలకు తెలిసే విధంగా జరుపుకుంటున్నామని తెలిపారు. 1999 లో నావీ, ఎయిర్ ఫోర్స్, ఆర్మీ సమిష్టిగా పోరాడి మన దేశ సరిహద్దులను కాపాడారని, ఆ సమయంలో పోరాడి అమరులైన సైనికుల త్యాగాలను స్మరించుకోవాలని తెలిపారు. భారత దేశాన్ని సరిహద్దులలో సైనికులు 365 రోజులు 24 గంటలు ప్రతి క్షణం కంటికి రెప్పలా కాపాడుతున్నారని, దేశ ప్రజల రక్షణ కోసం అందరినీ వదిలి దేశ సేవలో ఉన్నారని తెలిపారు. నిరంతరం విధులు నిర్వహిస్తున్న సైనికులకు గౌరవంగా కార్గిల్ దివస్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా పాల్గొనాలని తెలిపారు. మాజీ సైనికులకు ఎదురయ్యే సమస్యలను పరిష్కరించేందుకు జిల్లా అధికార యంత్రాంగం సమన్వయంతో కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, పోలీస్ అధికారులు, ఎన్.సి.సి. విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తండాల్లో తీజ్ సంబరాలు!

- తొమ్మిది రోజులపాటు గిరిజన తండాల్లో పండుగ సందడి..
- పెళ్లి కాని యువతులకు అత్యంత ప్రీతిపాత్రమైనది
- తండాలలో ఘనంగా ప్రారంభమైన ఉత్సవాలు...





చెన్నారావుపేట, జూలై 26 (జనం సాక్షి): ప్రతి ఏటా ఆషాడ, శ్రావణ మాసాల్లో లంబాడి యువతులు అత్యంత వైభోపేతంగా నిర్వహించుకునే తీజ్ పండుగ తెలంగాణ ప్రాంతంలో హిందూ మహిళలు ప్రతి ఏడాది జరుపుకునే బతుకమ్మ పండుగను పోలి ఉంటుంది. ఈ రెండు పండుగలను గ్రామాలలో 9 రోజులపాటు ఘనంగా నిర్వహించుకుంటారు. లంబాడి తెగల సాంస్కృతిక జీవనశైలికి తీజ్ పండుగ అద్దం పడుతుంది. అలాగే కోరిన కోర్కెలు తీర్చే వరాలను ప్రసాదించే దేవుడిని ఆరాధించడమే తీజ్ పండుగ అని లంబాడీలు భావిస్తున్నారు. అంతేకాక గౌరీ శంకరులను ఆరాధించడమే తీజ్ అనే మరో భావం కూడా ఉందని తండా పెద్దల ప్రగాఢ విశ్వాసం. ముఖ్యంగా పెళ్లి కానీ యువతులకు ఈ పండుగ అత్యంత ప్రీతిపాత్రమైందని గిరిజనుల నమ్మకం. తీజ్ సంబరాలు గ్రామాలలోని తండాలలో అత్యంత వైభోపేతంగా జరుపుకుంటారు. గిరిజన తండాలలో తీజ్ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి.

### తండాల్లో తొమ్మిది రోజుల సందడి...

గ్రామాలలోని లంబాడి తండాల్లో తీజ్ పండుగను 9 రోజులపాటు గిరిజనులు ఘనంగా నిర్వహిస్తారు. ఈ సందర్భంగా తండాలలో ఉన్న యువతులు తొమ్మిది రోజులు ప్రత్యేకంగా పందిళ్లలో ఏర్పాటు చేసిన గోధుమ బుట్టల వద్ద పాటలను పాడుతూ డప్పు చప్పుల్ల నడుమ పురి విప్పిన నెమల్లలా నాట్యం చేస్తారు. దీంతో గ్రామాలలోని తండాలకు ఒక కొత్త శోభ వస్తుంది. దీంతో ఏ తండాలో చూసినా తీజ్ పండగ సందడి వాతావరణం కనిపిస్తుంది.

### ఇది మొలకల పండుగ..

మొలకెత్తిన గోధుమ నారునే తీజ్ అని పేర్కొంటారు. తండాలలోని యువతుల తల్లిదండ్రులు, తండా పెద్దలు ఈరోజు తీజ్ పండగ జరపాలో చర్చించి నిర్ణయిస్తారు. పుట్ట మట్టి లేదా చీమలు తోడిన మట్టిని తీసుకువచ్చి యువతులు చిన్న బుట్టల్లో (శిబ్బులు) పెట్టి దానిలో కొంత ఎరువును వేస్తారు. ఈ మట్టి వేసిన బుట్టల్లో నానబెట్టిన గోధుమలను వేసి ఉంచుతారు. ఈ శిబ్బులను పెట్టడానికి ఒక వేదికను గాని పందిరిని గాని ఏర్పాటు చేసి వాటిలో అమర్చుతారు. శిబ్బులలోని గోధుమలు మొలకెత్తే వరకు ప్రతిరోజు 9 రోజులపాటు లంబాడి యువతులు పాటలు పాడుతూ నీరును పోస్తారు. వేల్ బడాలి మా... సీతారే బడలిమా బీజారియా... అంటూ గోధుమలు మంచిగా మొలకెత్తి పశుసంపద, పంటలను చల్లగా చూడాలని పాటలు పాడుతూ నృత్యాలు చేస్తారు. ఏడవ రోజు దామోలి అనే రొట్టెలు, బెల్లం కలిపిన ముద్దలను తీజ్ మొక్కలకు నైవేద్యంగా పెడతారు. ఎనిమిదవ రోజు గనగోర్ అనే బొమ్మను తయారుచేసి హాస్య భరితమైన పాటలు పాడుతూ నృత్యాలు చేస్తారు. 9వ రోజు సేవాబాయి అనే పిత్రు దేవుడికి శాఖాహార నైవేద్యాలను సమర్పిస్తారు. అనంతరం మట్టితో తయారుచేసిన డోక్రా, డోక్రి (ఆడ, మగ) మిగతా 8లో..

# ఉన్నత చదువులే.. ఉజ్వల భవిష్యత్‌కు పునాది

- మహాత్మా జ్యోతిరావు పూలే పాఠశాల సందర్శన
- పెంబర్తి లో కలెక్టర్ పర్యటన
- ప్రత్యేక తరగతులు పెట్టండి
- ప్రతీ సబ్జెక్ట్ లో... ప్రతీ విద్యార్థి ప్రతిభ చూపించాలి
- కిచెన్ పరిశుభ్రం గా ఉండాలి
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ ప్రతినిధి, జూలై 26(జనంసాక్షి): విద్యార్థులు బాగా చదివితేనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని లిజిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. శనివారం పెంబర్తి లోని మహాత్మ జ్యోతి రావు పూలె బాలికల రెసిడెన్షియల్ పాఠశాల / కళాశాల ను శనివారం కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్‌లి సందర్శించారు. ముందుగా ఉపాధ్యాయుల హాజరు ను పరిశీలించి... ఎంత మంది ఈరోజు హాజరయ్యారు, ఎంత మంది లీవ్ లో ఉన్నారని చూసి...అనంతరం కిచెన్ లో ఉండే వంట సరుకులను పరిశీలించారు. గాలి, వెలుతురు వచ్చేలా చూసుకోవాలని, కిచెన్ ని ఎల్లప్పుడూ పరిశుభ్రంగా పెట్టుకోవాలని కలెక్టర్ తెలిపారు. వంట కి ఉపయోగించే ప్రతీ వస్తువు ని ఒకటికి రెండు సార్లు చెక్ చేసుకోవాలన్నారు. అనంతరం 10 వ తరగతి విద్యార్థుల వద్దకు కలెక్టర్ వెళ్లి వారి అభ్యాసన సామర్థ్యలను పరీక్షించారు. ఎవరికి ఏ సబ్జెక్ట్ అంటే ఇష్టం.. ఏది కాస్త ఇబ్బంది గా అనిపిస్తుందని... ప్రతీ విద్యార్థిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మరింత ఎక్కువ సమయం కేటాయించి... ఏ సబ్జెక్ట్ లో వెనుకపడి ఉన్నారో... తెలుసుకొని అందుకు అనుగుణంగా ప్రత్యేక తరగతులని నిర్వహించాలని ప్రిన్సిపాల్ లలిత కి కలెక్టర్ సూచించారు. బాగా చదువుకుంటేనే... కేరిర్ బాగుంటదని... ఒకరి మీద ఆధారపడాలిసిన అవసరం రాదని.. మీ తల్లిదండ్రులకు ఏ కష్టం లేకుండా చూసుకునే స్థాయి కి ఎదగాలన్నారు. ఈ కార్యక్రమం లో డి ఈ ఓ భోజన్న, మహాత్మా జ్యోతి రావు పూలె పాఠశాల / కళాశాల డి సి ఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# డి ఏ, పెండింగ్ బిల్లులను, కేజీబీవీ ఉపాధ్యాయలకు సమ్మె కాలం జీతాలను వెంటనే చెల్లించాలి

- తపస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవాత్ సురేష్ డిమాండ్



రేగొండ,జూలై 26( జనం సాక్షి): తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘాన్ని బలోపేతం చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవాత్ సురేష్ ఉపాధ్యాయులను కోరారు.సంఘం సభ్యత్వం నమోదులో భాగంగా ఉమ్మడి రేగొండ మండలంలో ఏర్పాటు చేసిన సభ్యత్వ అభియాన్ కార్యక్రమంలో శనివారం ఆయన పాల్గొన్నారు.ఉద్యోగ ఉపాధ్యాయులకు చెల్లించవలసిన ఐదు డిఏలను,పెండింగ్ లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు.వర్క్ అడ్జస్మెంట్ కింద ఉపాధ్యాయులను వేధించటం సరికాదని, దీని ద్వారా ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని, కనీసం ప్రాథమిక పాఠశాలలకు ఇద్దరు చొప్పున ఉపాధ్యాయులను కేటాయించాలన్నారు.40 మంది విద్యార్థులు ఉన్నచోట ముగ్గురు ఉపాధ్యాయులను, వందమంది విద్యార్థులు దాటిన తర్వాత ఐదుగురు ఉపాధ్యాయులను కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు.మండల కేంద్రంలోని కేజీబీవీలను సందర్శించి అక్కడి ఉపాధ్యాయుల సమస్యలను అడిగి తెలుసుకన్నారు.కేజీబీవీ ఉద్యోగుల ప్రధాన డిమాండ్ అయిన టైం స్కేల్ ను వెంటనే అమలు చేయాలని సమ్మె కాలానికి వేతనాన్ని చెల్లింపు,వార్డెను నియామకం,కేర్ టేకర్స్ నియామకం జరపాలని కోరారు.నాన్ టీచింగ్ స్టాఫ్ ఉద్యోగుల జీతాలు పెంచి,చైల్డ్ కేర్ లీవ్స్ ఇవ్వాలన్నారు.వీటితో పాటు రిటైర్ అయిన ఉద్యోగులకు గ్రాట్యుటీ చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సమస్యల పరిష్కారానికి గౌరవ టీచర్ ఎమ్మెల్సీలు ఏవియన్ రెడ్డి, మల్కా కొమరయ్య సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం మిగతా 8లో..

## వచ్చిన దరఖాస్తులకు పరిష్కారం చూపాలి

- కాటారం సబ్ కలెక్టర్ మాయంక్ సింగ్



**మహా ముత్తారం జూలై 26 (జనంసాక్షి):** రైతుల నుంచి వచ్చిన భూభారతి దరఖాస్తులను పరిష్కరించి పరిష్కారం చూపాలని కాటారం సబ్ కలెక్టర్ మాయంక్ సింగ్ సూచించారు. శనివారం మహా ముత్తారం తాసిల్దార్ కార్యాలయంలో భూభారతి దరఖాస్తులను తనిఖీ చేశారు. ఇతనికిలో సమస్యలు పరిష్కార దిశగా ఎంతవరకు వచ్చాయని ఇంకా పరిష్కారానికి వేగవంతంగా పనులు చేయాలని తాసిల్దార్ శ్రీనివాస్ కు సూచించారు. రెవెన్యూ సిబ్బంది సమన్వయంగా భూభారతి చట్టానికి అనుగుణంగా రైతుల భూ సమస్యల పరిష్కారం కోసం పనిచేయాలని సూచించారు. డిప్యూటీ తాసిల్దార్ సందీప్. రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

## విద్యాభివృద్ధిలో లైబ్రరీ పుస్తకాలు ప్రముఖ పాత్ర

- విద్య శాఖ అధికారి దర్శనం భోజన్న



**జనగామ ప్రతినిధి, జూలై26 (జనంసాక్షి):** జనగామ మండల విద్యాశాఖ అధికారి శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న మండలస్థాయి కాంప్లెక్స్ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి ఎన్ఏయస్‌లో దేశంలోని అన్ని జిల్లాలలో మన జనగామ జిల్లా మొదటి 50 జిల్లాలలో ఉండటం ఆనందదాయకం... ఉపాధ్యాయినీ , ఉపాధ్యాయులందరూ మరింత ఉత్సాహంతో, అంకితభావంతో పనిచేస్తూ మరింత మెరుగైన ఫలితాలు వచ్చే విధంగా కృషి చేయాలని... విద్యాభివృద్ధిలో లైబ్రరీ పుస్తకాలు ప్రముఖ పాత్ర పోషిస్తున్నాయి కాబట్టి ప్రతి పాఠశాలలో సమర్థవంతంగా లైబ్రరీ పుస్తకాల నిర్వహణ ఉండాలని ఉపాధ్యాయులకు సూచన ఇస్తున్న జనగామ జిల్లా విద్యాశాఖ అధికారి దర్శనం భోజన్న. ఈ కార్యక్రమంలో ధర్మకంచ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు తాటోజు శ్రీనివాసులు పెంబర్తి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు డాక్టర్ జి నాగరాణి పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాల్లో టాస్క్ ఫోర్స్ టీం తనిఖీలు



**బెల్లంపల్లి, జులై 26, (జనంసాక్షి):** బెల్లంపల్లి పట్టణంలోని ఎరువుల దుకాణాల్లో శనివారం మండల టాస్క్ ఫోర్స్ టీం తనిఖీలు చేపట్టారు. టీం సభ్యులైన తహసీల్దార్ కృష్ణ, బెల్లంపల్లి పట్టణ సీఐ శ్రీనివాస్ రావు, మండల వ్యవసాయ అధికారి సుద్దాల ప్రేమ్ కుమార్ కలిసి అన్ని ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. యూరియా నిలువలు, అమ్మకాలను పరిశీలించారు. యూరియా పక్కదారి పట్టకుండా చర్యలు చేపడతామని తెలిపారు. డీలర్స్ ఎవరైనా యూరియా పక్కదారి పట్టించినా, రైతులు కానికి, దళారులకు విక్ర యించినా, వ్యవసాయేతర పనులకు అమ్మినా అట్టి డీలర్స్ పై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని, అధిక ధరలకు అమ్మినా, బ్లాక్ మార్కెటింగ్ చేసి నా అట్టి డీలర్స్ లైసెన్స్‌లు రద్దు చేస్తామని, యూరియా కృత్రిమ కొరత సృష్టిస్తే ఉపేక్షించబోమని, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చ రించారు. టాస్క్ ఫోర్స్ టీం వెంట బెల్లంపల్లి మండల గిర్థవర్, సిబ్బంది ఉన్నారు.

# అన్నదాతను ఆదుకున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే

- మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్



**నర్సంపేట జూలై 26 (జనంసాక్షి) :** అన్నదాతను ఆదుకునేది కాంగ్రెస్ ప్రభుత్వం అని. నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్. శనివారం .అన్నారు.చెన్నారావుపేట మండలం లింగాపురం గ్రామంలోని రైతులకు నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి సహకారంతో మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాపురం మాజీ సర్పంచ్ తప్పెట రమేష్ ఆధ్వర్యంలో సిగ్నెట్ కంపెనీ నుండి 13 లక్షల విలువైన బిందు సేద్యం (డ్రిప్‌సిస్టం) పరికరాలను అందించారు వారు పేర్కొన్నారు ముఖ్య అతిథిగా పాల్గొని పన్నెండు మంది రైతులకు బిందు సేద్యం పరికరాలను అందించారు అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని గత ప్రభుత్వంలో రైతులకు డ్రిప్ సిస్టం సబ్సిడీ అందక ఇబ్బందులు పడ్డారని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని అన్ని వర్గాల రైతులకు సబ్సిడీ ద్వారా డ్రిప్ అందిస్తున్నామని అన్నారు బిందు సేద్యంతో వ్యవసాయం లాభసాటిగా ఉంటుందని బిందుసేద్యం ద్వారా వ్యవసాయం చేయడం వలన 30-50 శాతం నీటిని ఆదా చేసుకోవచ్చని మొక్కలకు అవసరమైన నీరు పోషకాలు నేరుగా వేర్ల వద్ద అందడం వలన కలుపు మొక్కల పెరుగుదల తగ్గి మొక్కలకు వ్యాధులు వచ్చే అవకాశం తగ్గుతుందని నీటిని పొదుపుగా ఉపయోగించడం వలన రైతులకు తక్కువ శ్రమ సమయం డబ్బు ఆదా అవుతుందని పంట దిగుబడి పెరుగుతుందని అన్నారు ఉద్యానవన అధికారి తరుణ్ మాట్లాడుతూ డ్రిప్ సిస్టం ద్వారా రైతులకు చాలా ఉపయోగాలు ఉన్నాయని పంటల సంరక్షణలో రైతులు నీటిని పొదుపుగా వాడుకొని తక్కువ ఖర్చుతో ఎక్కువ పంటను పండించి అధిక ఆదాయం పొందవచ్చని డ్రిప్ సిస్టం వాడకంలో తగిన జాగ్రత్తలు తీసుకోవడం వలన రైతులకు మేలు జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాపురం మాజీ సర్పంచ్ తప్పెట రమేష్,నర్సంపేట మండల అధ్యక్షులు కత్తి కిరణ్,మాజీ వైస్ ఎంపీపీ పురం రాంబాబు,మాజీ ఉప సర్పంచ్ తప్పెట స్వామి,సీనియర్ నాయకులు ఎలుగోయా అశోక్,గోపతి కొమురయ్య,భూషణబోయిన ఐలయ్య,సిగ్నెట్ సంస్థ డిసిఓ చారీ,డీలర్ రాజు రైతులు రాజబోయిన కుమార స్వామి,తప్పెట సూరయ్య,మామిండ్ల రాజు, చేలాగోల రాజు,కడిదెల రాజకుమార్,మూగల కమలాకర్,గుగులోతు నర్సయ్య, చంద్రమౌళి,ముత్యాల మల్లయ్య,రాజబోయిన రాజు పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రమశిక్షణను అలవర్చుకొని సన్మార్గంలో నడవాలి

- తహసిల్దార్ మహ్మద్ అబిద్ అలీ



**చెన్నారావుపేట, జూలై 26 (జనంసాక్షి):** విద్యార్థులు క్రమశిక్షణను అలవర్చుకొని సన్మార్గంలో నడవాలని తహసిల్దార్ మహ్మద్ అబిద్ అలీ అన్నారు. శనివారం మండలంలోని ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు స్ఫూర్తి కార్యక్రమంలో భాగంగా జీవన నైపుణ్యాలు, మానసిక వికాసం, కెరీర్ గైడెన్స్ పై అవగాహన సమావేశంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలోనే తొలిసారిగా వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ప్రభుత్వ పాఠశాల విద్యార్థులలో జీవన నైపుణ్యాలు, మానసిక వికాసం పెంపొందించేందుకు స్ఫూర్తి కార్యక్రమాన్ని చేపట్టారని తెలిపారు. విద్యార్థులు జీవన నైపుణ్యాలను పెంపొందించుకొని ఎన్ని సమస్యలు ఎదురైనా వాటిని తట్టుకుని సమయస్ఫూర్తితో జీవితంలో రాణించాలని కోరారు. సన్మార్గంలో నడవాలని, సక్రమ ప్రవర్తనను అలవర్చుకోవాలని సూచించారు. అంతే కాక జీవన నైపుణ్యాల అభివృద్ధి కోసం విద్యార్థులు అనుసరించాల్సిన మార్గాల గురించి వివరించారు. విద్యార్థులు సహానుభూతి, భావ ప్రసార సామర్థ్యం, ఒత్తిడిని తట్టుకోవడం, యుక్త వయసులో ఎదురయ్యే సమస్యలను అర్థం చేసుకోవడం, సృజనాత్మక ఆలోచన నైపుణ్యం, నిర్ణయాలు తీసుకునే నైపుణ్యం, సమస్య పరిష్కార నైపుణ్యం, విమర్శనాత్మక ఆలోచన ధోరణి, పరస్పర వ్యక్తిగత సంబంధాల నైపుణ్యం ఎలా కలిగి ఉండాలో వివరించారు. విద్యార్థులు కోపం, భయం, ద్వేషం, ఈర్ష్య, అసూయ, ప్రతీకారం లాంటి లక్షణాలను విడనాడి ఉత్తమమైన జీవన విలువలను కలిగి ఉండాలని ఉద్బోధించారు. పరీక్షలు అంటే భయపడటం మానుకోవాలని, అర్థవంతంగా చదవాలని వివరిం చారు. ఉప్పరపల్లి పాఠశాల విద్యార్థులు పాఠ్య, పాఠ్యేతర, సహ పాఠ్య కార్యక్ర మాలలో చురుగ్గా పాల్గొని మండల స్థాయి నుండి జాతీయ స్థాయికి వెళ్లారని అన్ని రంగాలలో కూడా ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యురాలుజయ, గిర్థవర్ మహమ్మద్ రషీద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

# ఘనంగా కుంజా సూర్య జన్మదిన వేడుకలు

- యూత్ కాంగ్రెస్ మండలశాఖ అధ్యక్షుడు నరేందర్ ఆధ్వర్యంలో
- వృద్ధాశ్రమంలో పండ్లు, స్వీట్స్ పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు




**మంగపేట జూలై 26 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క కుమారుడు కుంజా సూర్య జన్మదిన వేడుకను మండల కేంద్రంలోని కస్తూర్బా మహిళా మండలి వృద్ధాశ్రమంలో ఘనంగా నిర్వహిం చారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ మండలశాఖ అధ్యక్షులు మైల జయరాంరెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టుపల్లి వెంకటేశ్వర్లు హాజరై కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు, స్వీట్స్ లను అందజేశారు. కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి కోడెల నరేష్, జిల్లా సోషల్ మీడియ కో ఆర్డినేటర్ కర్రి నాగేంద్రబాబు, మహబూ బాబాద్ పార్లమెంట్ స్థాయి మెం బర్షిప్ కొ-ఆర్డినేటర్ కారుపోతుల మణివర్మ , ఎన్ఎస్ యుఐ మండలశాఖ అధ్యక్షులు బోడ జయరాజు, యూత్ ఉపాధ్యక్షులు కుర్సం రమేష్, ప్రధానకా ర్యదర్శి బాడిషా ఆధినారాయణ, చెట్టు పల్లి ముకుందం, ఐఎన్టియుసి మండల శాఖ అధ్యక్షులు పొల్లూరి తిరుపతి, మండల ఎస్సి సెల్ ఉపాధ్యక్షులు నైనారపు రాజు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు హుస్సేన్, యూత్ సీనియర్ నాయకులు బాసరికారి నాగార్జున, లిక్కి రమేష్, కస్ప ముకుందం పాల్గొన్నారు.

# జవానులు చేసిన త్యాగాలు భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిదాయకం

• డఫోడిల్స్ పాఠశాల కరస్పాండెంట్ చింతల నరేందర్

**నర్సంపేట జూలై 26 (జనంసాక్షి) :** జవానులు చేసిన త్యాగాలు భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిదాయకమని డఫోడిల్స్ (సి.బి.యస్.ఈ) పాఠశాల కరస్పాండెంట్ చింతల నరేందర్ అన్నారు. శనివారం నర్సంపేట డోఫోడిల్స్ పాఠశాలలో దేశ రక్షణ కోసం ప్రాణాలను అర్పించిన వీరజవాన్ల త్యాగాలను స్మరించుకుంటూ కార్గిల్ విజయ్ దివస్ వేడుకలు చేర్మెన్ చింతల నరేందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా అమర జవాన్లకు నివాళులు అర్పించి ఈ సందర్భంగా చింతల నరేందర్ మాట్లాడుతూ...కార్గిల్ యుద్ధం మన భారత సైనికుల అసాధారణ ధైర్యానికి చిహ్నమని. దేశాన్ని కాపాడేందుకు వారు చేసిన త్యాగాలు భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిదాయకంగా నిలవాలని. ఈ విజయ్ దివస్ అంటే కేవలం ఓ యుద్ధ జయమే కాదు.. అది దేశభక్తికి నిలువెత్తు నిదర్శనం. యువతలో దేశ ప్రేమ, కర్తవ్య భావన పెంపొందించేందుకు ఇలాంటి వేడుకలు కీలకమని వివరించారు. విద్యార్థులందరికి కార్గిల్ యుద్ధ నేపథ్యం, సైనికుల ప్రాణ త్యాగాల గురించి అవగాహన కల్పిస్తూ, దేశాన్ని మించిన ధర్మం లేదని జవానులకు సెల్యూట్ అని అన్నారు. అనంతరం ఎన్ సి సి విద్యార్థులతో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసి అమరుల త్యాగాలను స్మరించుకుంటు పాఠశాల ఉపాధ్యాయ



బృందం, విద్యార్థులతో చెట్లను నాటి తెలంగాణ సంస్కృతి, దేశభక్తి ఉట్టిపడేలా విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల సెక్రటరీ సాయి కీర్తన రోహిత్ ,డీన్ ఇందుమతి, ప్రధానోపాధ్యాయులు అజీముద్దీన్, ఉప ప్రధానోపాధ్యాయులు సి. హెచ్ రీటా, హెచ్. ఆర్.డి విజయలక్ష్మి, శశికల, కిరణ్మయి, ఎన్‌సిసికేర్ టెకర్ వెంకటరత్నం, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ప్రయోగాత్మక విద్యను అందించాలి

• జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ రూరల్, జూలై 26(జనంసాక్షి):** జిల్లాలో విద్యా ప్రమాణాలను మెరుగుపంచడంపై దృష్టి సారించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ శనివారం కడెం మండలంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా లను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం, తరగతి గదులు, స్టోర్ రూమ్, వంటగది వంటి ప్రాంతాలను కలెక్టర్ పరిశీలించారు. సందర్శనలో భాగంగా కలెక్టర్ స్వయంగా ఏడవ తరగతి విద్యార్థులకు భౌతిక శాస్త్రంలోని దర్పణాలు పాఠాన్ని బోధించి, పటాలు గీయించారు. విద్యార్థుల దగ్గరుండి జవాబులు తెలుసుకున్నారు. తద్వారా సృజనాత్మకత పెరిగేందుకు ప్రయోగాత్మక విద్య ఎంతో అవసరమని కలెక్టర్ తెలిపారు. ప్రతిరోజూ అన్ని తరగ తుల్లో కనీసం 15 నిమిషాల పాటు చదవడం నేర్పించాలని ఉపాధ్యా యులకు సూచించారు. అలాగే కొత్తగా చేరిన విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోటుబుక్కులు, యూనిఫార్ములు సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పదవ తరగతి విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడుతూ సిలబస్ ప్రగతిపై వివరాలు అడిగి



తెలుసుకున్నారు. బోర్డు పరీక్షలకు లక్ష్యంగా ఇప్పటి నుంచే చదువులకు ప్రాధాన్యత ఇవ్వాలని విద్యార్థులను ఉద్దేశించి అన్నారు. విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్న భోజనం, ఇతర వసతులపై విద్యార్థులే స్పందించేలా ప్రశ్నలు అడిగారు. పాఠశాల పరిసరాలను శుభ్రంగా ఉంచాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. ఈ తనిఖీలో ఎంపీడీవో అరుణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## అధిక వర్షాల కారణంగా రసాయన ఎరువులను వాడకండి

**భూపాలపల్లి, జూలై 26 (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా లోని సమస్త రైతాంగానికి తెలియజేయునది ఏమనగా జిల్లాలో అధిక వర్షాలు కురుస్తున్నాయి కాబట్టి రైతాంగము రసాయనిక ఎరువులు లేదా పురుగు మందులు లేదా గడ్డి మందులు తమ పంట పొలాలకు వేయకూడదు ఎందుకంటే వృథా అవుతాయి అలాగే ఎక్కడైతే పత్తి చేనులో నీరు నిలిచి ఉన్నట్లయితే ఆ నీటిని తక్షణమే తీసివేయగలరు సమాచారం కోసం మా మండల అధికారిని గాని లేదా మా వ్యవసాయ విస్తరణ అధికారులు గానీ సంప్రదించగలరని జిల్లా వ్యవసాయ అధికారి బాబు ప్రకటన లో తెలిపారు.

## ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని ఆకస్మిక తనిఖీ



**నేరడిగొండ జూలై26(జనంసాక్షి):** రైతులకు ఎరువులు సరిపడే విదంగా ఇబ్బందులు కలగకుండా యూరియా సరఫరాలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని (హకా)జనరల్ మేనేజర్ వెంకటేశ్వరులు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్ స్వామి లు అన్నారు. శనివారం రోజున మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నందు హెచ్‌ఏసిఏ(హకా)జనరల్ మేనేజర్ వెంకటేశ్వర్లు జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ స్వామి గోదాము నందు ఎరువుల నిల్వలను రికార్డులను పరిశీలించి తనిఖీ చేశారు. తదుపరి ఎరువుల సరఫరాలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సిబ్బందికి సూచించారు. ప్రస్తుతం మండలంలో రైతులకు ఎటువంటి యూరియా కొరత లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం ఇన్చార్జి అసిస్టెంట్ రిజిస్టర్ అరుణ సీనియర్ అసిస్టెంట్ జలాల్ వ్యవసాయ విస్తరణ అధికారులు శ్యామ్ సౌజన్య సిఇఓ నాగభూషణం కార్యదర్శి గంగన్న సంతోష్ రాజేందర్ గఫర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినిలకు నిత్యావసర వస్తువుల పంపిణీ

**పర్వతగిరి జులై 26 (జనంసాక్షి):** పర్వతగిరి కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో 20 మంది తల్లి గాని తండ్రి గాని లేని విద్యార్థులకు సుమారు 85 వేల విలువగల నిత్యాసర వస్తువులను రోటరీ క్లబ్ వరంగల్ ప్రెసిడెంట్ శివప్రసాద్ సహకారంతో పంపిణీ చేయడం జరిగింది. దీనిలో భాగంగా విద్యార్థులకు డ్రెస్సులు, యోగ మ్యాట్, స్టడీ చైర్, వాటర్ బాటిల్స్, ఎగ్జామ్ పాడ్స్, డిక్షనరీలు పెన్సిల్ బాక్స్, టార్చ్ లైట్స్, పెన్స్, నోట్ బుక్స్, లగేజ్ బ్యాగ్స్, రైటింగ్ పాడ్స్, టవల్స్ అండ్ కర్చిప్స్ విద్యార్థులకు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన పర్వతగిరి మండల విద్యాశాఖ అధికారి గాయపు లింగారెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల కొరకు రోటరీ క్లబ్ వరంగల్ వారు చేస్తున్న విశిష్ట సహకారాన్ని అభినందించారు విద్యార్థినిలు వాటిని సద్వినియోగం చేసుకొని జీవితంలో ఎదగాలని అన్నారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ అందిస్తున్న సేవలను వివరించారు. విద్యార్థినిలు ఎలాంటి పరిస్థితులను అయినా ఎదుర్కోవాలని ఆత్మస్థైర్యంతో ముందుకు వెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు ఎం ఈ ఓ గాయపు లింగారెడ్డి , రొటేరియన్ ప్రెసిడెంట్ కె. శివప్రసాద్ మేడం రొటేరియన్ సెక్రటరీ జి ఎల్లారాజు రొటేరియన్ డి నరసింహారావు రొటేరియన్ శ్రీకాంత్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పిన్నిటి అనిల్ రావు , జి జయరాజ్ పాఠశాల స్పెషల్ ఆఫీసర్ నజియాసల్మా తథితరులు పాల్గొన్నారు.

# రైతు ఆత్మహత్య

**ఖానాపూర్ జూలై 26 (జనంసాక్షి):** మండలంలోని సుర్జాపూర్ గ్రామానికి చెందిన సంగ లస్మన్న (65) అనే రైతు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎస్సై రాహుల్ గైక్వాడ్ కథనం ప్రకారం ఘటన వివరాలు ఇలా ఉన్నాయి.



మృతుడు తన వ్యవసాయ క్షేత్రంలోని మంచేకు శనివారం ఉదయం నైలాన్ తాడుతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడని తెలిపారు. మృతుని భార్య గత సంవత్సర క్రితం అనారోగ్యంతో మృతి చెందిందని మృతుడు అప్పుచేసి వాటిని తీర్చలేక మనస్థాపానికి చెంది ఈ అఘాయిత్యానికి పాల్పడినట్లు పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.

## పారిశుద్ధ కార్మికులకు రైన్ కోర్టులు పంపిణీ



**సారంగాపూర్, జూలై 26 (జనంసాక్షి):** సారంగాపూర్ మండలం కౌట్ల బి గ్రామంలో పరిశుద్ధ కార్మికులు వర్షంలోనే తడుస్తూ పనులు చేస్తుండడంతో గ్రామ పెద్దలు కౌట్ల బి మ్యాక్స్ ఆధ్వర్యంలో పారిశుద్ధ కార్మికులకు మ్యాక్స్ సభ్యులు శనివారం రైన్ కోర్టులు పంపిణీ చేశారు. గ్రామం శశ్య శ్యామలంగా పారిశుద్ధంగా ఉంచడంలో ప్రధాన పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మ్యాక్స్ ప్రెసిడెంట్ నకిరేడ్డి నర్సారెడ్డి, వైస్ ప్రెసిడెంట్ లక్ష్మారెడ్డి, రాజమోహన్ రెడ్డి, సత్య పాల్ రెడ్డి, గోవింద్ రెడ్డి గ్రామ కార్యదర్శి సుధాకర్, పరిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాల తనిఖీ



**నస్పూర్(జనంసాక్షి):** నస్పూర్ మండలములో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వ్యవసాయ, పోలీస్, రెవెన్యూ శాఖల ఆధ్వర్యంలో శనివారం ఎరువుల దుకాణాలు తనిఖీ చేయటం జరిగింది. రైతులకు మాత్రమే యూరియా, ఇతర ఎరువులు వారి యొక్క పట్టా పాస్ పుస్తకం, ఆధార్ కార్డ్లు పరిశీలించి వారికి ఉన్న ఏరియా ను బట్టి ఇవ్వాలని, డీలర్లు ఎవరైనా కృత్రిమ కొరత సృష్టించిన, అధిక ధరలకు అమ్మిన, యూరియాతో పాటు ఇతర ఎరువులు వేరే జిల్లాకు లేదా వ్యవసాయేతర అవసరాలకు మళ్లిం చిన వారి పైన చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని, యూరియా గాని ఇతర ఎరువులు అనుమతి లేకుండా నిల్వ చేశారేమో అని అనుమానిత గోడౌన్లు, అనుమానిత ప్రదేశాలలో తనిఖీలు చేయటం జరిగింది. మండలములో సరిపడ ఎరువుల నిల్వలు ఉన్నాయని రైతులు కూడా అవసరం మీరే తీసుకెళ్లాలని ముందుగా తీసుకువెళ్లి స్టోర్ చేసుకుం టే వాడుకునే సమయానికి పోషక విలువలు తగ్గుతాయి అని ఎప్పుడూ అవసరమైతే అప్పుడు అవసరం మేర తీసుకెళ్లాలని ప్రస్తుతం 31.14 మెట్రిక్ టన్నుల యూరియా మండలములో అందుబాటులో ఉందని మం డల వ్యవసాయ అధికారి మహేందర్ తెలిపారు. ఈ కార్యక్రమములో ఏఎస్ఐ బషీర్, ఏ ఈ ఓ తిరుపతి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పాఠశాలకు ప్రింటర్ బహుకరణ



**మంగపేట జూలై26(జనంసాక్షి):** మండలంలోని కమలాపురం జెడ్పీ పాఠశాలలో 1995-1996 వ సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్నటువంటి పూర్వ విద్యార్థి లక్ష్మణ్ తన సంస్థ ఐషాని ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా 25 వేల రూపాయల విలువ గల ప్రింటర్ ను బహుకరించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ తాను చదువుకున్న పాఠశాలకు ప్రింటర్ బహుకరించినందుకు చాలా సంతోషంగా ఉందని అలాగే వాటర్ ప్లాంట్ ఇతర సౌకర్యాల కొరకు తన కంపెనీ ద్వారా ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. పాఠశాలకు ప్రింటర్ ను బహుకరించిన లక్ష్మణ్ కు కృతజ్ఞతలు తెలిపి శాలువాతో సత్కరించి మెమొంటోను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు సునీత, ఉపాధ్యాయులు నర సింహారావు, నరేష్, రాజేశ్వరరావు, నాగలక్ష్మి, భూలక్ష్మి, రమేష్ నాతో పాటు పూర్వ విద్యార్థులు శ్రీనివాస్ హరిబాబు పాల్గొన్నారు.

# ఏరియా స్థాయి త్రైపాక్షిక రక్షణ సమీక్షా సమావేశం ఏర్పాటు

- హాజరైన హైదరాబాద్ రీజియన్-2 డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ (మైనింగ్) ఎన్.నాగేశ్వర రావు

**శ్రీరాంపూర్(జనంసాక్షి):** ఏరియాలోని సింగరేణి గెస్ట్ హౌస్ కాన్ఫరెన్స్ హాల్ సిసిసి నందు ఏఐటియుసి శ్రీరాంపూర్ ఏరియా బ్రాంచ్ సెక్రెటరీ బాజీ సైదా అధ్యక్షతన నిర్వహించిన 23వ ఏరియా స్థాయి త్రైపాక్షిక రక్షణ సమీక్షా సమావేశానికి హైదరాబాద్ రీజియన్-2 డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ (మైనింగ్) ఎన్ నాగేశ్వర రావు ,డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్ కె వెంకటేశ్వర్లు,ఏరియా జిఎం ఎం.శ్రీనివాస్ హాజరవగా జ్యోతి ప్రజ్వలన చేసి రక్షణ ప్రతిజ్ఞతో సమావేశాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా డైరెక్టర్లు మాట్లాడుతూ భద్రత పట్ల నిర్లక్ష్యం చేయొద్దని,పని ప్రదేశాలను ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ ప్రమాదాల నియంత్రణ కోసం తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లు వారి దృష్టికి వచ్చిన విషయాలను యాజమాన్యం దృష్టికి తీసుకురావాలని సూచించారు.ప్రమాద రహిత సింగరేణి కోసం ప్రతీ ఒక్కరూ పాటుపడాలన్నారు.ఉద్యోగులందరూ అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ భద్రతతో కూడిన విధులు నిర్వహించాలని కోరారు.భద్రత విషయంలో యాజమాన్యం ఎల్లప్పుడూ ముందుంటుందని,గత ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని భవిష్యత్తులో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నూతనంగా ఉద్యోగంలో చేరుతున్న ఉద్యోగులు అధికారులు తప్పకుండా రక్షణ సూత్రాలను పాటించాలన్నారు.కాంట్రాక్టు ఉద్యోగుల భద్రత పట్ల నిర్లక్ష్యం చేయకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.అనంతరం ఏరియా జిఎం ఎం. శ్రీనివాస్ మాట్లాడుతూ తప్పకుండా భద్రత ప్రమాణాలు పాటిస్తామని, భద్రతా పరంగా ఎటువంటిలోటు పాట్లు రాకుండా చూస్తామని, డి.జి.ఎం.ఎస్. అధికారులు అందించిన సూచనలకు అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేసుకొని చర్యలు తీసుకుంటామని,గనులలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులకు వారి రోజూ వారి విధి నిర్వహణలో కావలసిన అన్ని ఏర్పాట్లు సంస్థ ఏర్పాటు చేసిందని తెలియజేశారు.గుర్తింపు సంఘం బ్రాంచి సెక్రెటరీ బాజీ సైదా,అధికారుల సంఘం శ్రీరాంపూర్ ఏరియా అధ్యక్షులు కె వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ భద్రతా పరంగా యాజమాన్యం తీసుకునే నిర్ణయాలకు సహకారం తప్పకుండా ఉంటుందని తెలియజేశారు.అలాగే ఉద్యోగుల సంక్షేమానికి సంబంధించిన పలు అంశాలను యాజమాన్యం దృష్టికి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పోరేట్ సేఫ్టీ జిఎం చింతల శ్రీనివాస్,బెల్లంపల్లి రీజియన్ సేఫ్టీ జిఎం రఘు కుమార్, రెస్క్యూ విభాగం జిఎం శ్రీనివాసరెడ్డి,డి.ఎం.ఎస్ లు,డి.డి.ఎం.ఎస్ లు,ఎస్ ఓ టు జిఎం సత్యనారాయణ,డివై సీఎంఓ రమేష్ బాబు ఏరియా డీజీఎం లు,ఏరియా ఏజెంట్లు,ప్రాజెక్ట్ ఆఫీసర్స్,వివిధ గనుల మేనేజర్లు,ప్రాజెక్టు ఇంజనీర్లు,రక్షణ అధికారులు,వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.




## సింగరేణి ఉద్యోగులు ప్రమాద బీమాతో కూడిన అకౌంట్ ఓపెన్ చేసుకోవాలి

**భూపాలపల్లి, జులై 26 (జనంసాక్షి):** ప్రమాద బీమా పై ఇకనుండి పంజాబ్ నేషనల్ బ్యాంకులో కూడా ఖాతా ఓపెన్ చేయవచ్చు సింగరేణి కాలరీస్ సంస్థ గతంలో స్టేట్ బ్యాంక్ ఒఫ్ ఇండియా, యూనియన్ బ్యాంక్ ఒఫ్ ఇండియా, కెనరా బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా వంటి జాతీయ బ్యాంకులు/ పబ్లిక్ సెక్టార్ బ్యాంక్ లతో యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ కవరేజ్ కొరకు పరస్పర అంగీకర ఒప్పందం చేసుకుని ఈ ప్రమాద భీమా సౌకర్యాన్ని అమలు పరుచుచున్నది. అలాగే తేదీ 19.06.2025 నాడు పబ్లిక్ సెక్టార్ బ్యాంక్ అయిన పంజాబ్ నేషనల్ బ్యాంక్ తో కూడా ప్రమాద భీమా పై అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నది. భూపాలపల్లి ఏరియాలో పనిచేస్తున్న ఉద్యోగులు తెలంగాణ గ్రామీణ బ్యాంకులో ఖాతా కలిగి ఉన్న 323 మంది పై బ్యాంకు లలో ఖాతాలు తెరిచి ప్రమాద భీమా సౌకర్యం పొందవలిసిందిగా కోరారు. దీనికి సంబంధించి పూర్తి వివరాల బ్యాంకులను సంప్రదించవ లసిందిగా కోరారు.

## ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో కార్గిల్ విజయ్ దివస్



**బెల్లంపల్లి, జులై 26, (జనంసాక్షి):** కార్గిల్ విజయ దివస్‌ను పురస్కరించుకొని శనివారం బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో నెహ్రూ యువ కేంద్రం, ఎన్ఎస్ఎస్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. కార్గిల్ యుద్ధంలో పోరాడి అమరులైన సైనికులను స్మరించుకుంటూ మౌనం పాటించారు. దేశం అందుకున్న విజయాన్ని గుర్తు చేసుకుంటూ వేడుక నిర్వహించారు. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రముఖ విద్యావేత్త డాక్టర్ కాంపల్లి శంకర్ మాట్లాడుతూ 1999 మే 3న ప్రారంభమైన కార్గిల్ పోరాటం 60 రోజుల పాటు కొనసాగిందని, అదే సంవత్సరం జులై 26న విజయంతో ముగిసిందని తెలిపారు. ఈ పోరాటంలో 527 మంది సైనికులు వీర మరణం పొందారని గుర్తు చేశారు. వారి త్యాగానికి, వారి కుటుంబ సభ్యుల ధైర్యానికి మనమంతా రుణపడి ఉంటామని అన్నారు. ఇలాంటి కార్యక్రమాల నిర్వహణ ప్రతి ఒక్కరిలో స్ఫూర్తిని ప్రేరణను కలిగిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తో పాటు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ గజెల్లి మోహన్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇష్టపడి చదివితేనే కష్టాలకు దూరం

- బెల్లంపల్లి రూరల్ సీఐ హనోక్




**బెల్లంపల్లి, జులై 26, (జనంసాక్షి):** ఇష్టపడి చదివితేనే కష్టాలకు దూరంగా ఉంటామని బెల్లంపల్లి రూరల్ సీఐ హనోక్ అన్నారు. శనివారం ఆయన బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినులు అందరూ మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. ఉన్నతమైన ఆశయాలను ఏర్పాటు చేసుకొని, అట్టి ఆశయం సాధించే వరకు పట్టుదలగా కష్టపడి ఉన్నత స్థాయికి చేరుకొని చదువుకున్న స్కూలుకు, కన్న తల్లితండ్రులకు మంచి పేరు తీసుకొని రావాలన్నారు. ఎలాంటి చెడు ఆకర్షణలకు లోను కాకుండా మంచిగా చదువుకోవాలన్నారు. విద్యార్థినులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. పోలీసులు ఎల్లవేళల మీకు అందుబాటులో ఉంటారని, ఎలాంటి సమస్య ఉన్న పోలీస్ వాళ్లకు చెప్పవచ్చన్నారు. షీ టీం, ఆన్లైన్ మోసాలపై అవగాహనా పరిచారు. ఈ కార్యక్రమంలో నెన్నెల ఎస్సై కే ప్రసాద్, కానిస్టేబుళ్లు అనంత రావు, ప్రసాద్, కస్తూర్బా స్కూల్ ప్రిన్సిపల్ పి కవిత, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా వేములవాడలో ప్రమాణ స్వీకరణ



**నర్సంపేట జూలై 26 (జనంసాక్షి) :** అంగరంగ వైభవంగా మున్నూరు కాపు సంఘం తెలంగాణలో ఘనంగా ప్రమాణస్వీకారం శుక్రవారం జరిగింది. రాష్ట్ర అధ్యక్షుడు సర్దార్ పుటం పురుషోత్తం రావు పటేల్ మరియు కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుంచి వేలాదిగా మున్నూరు కాపు సోదరులు హాజరయ్యారు. మున్నూరు కాపు వరంగల్ పశ్చిమ మాజీ ఎమ్మెల్యే చీఫ్ విప్ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ .ఆధ్వర్యంలో వేములవాడ రాజన్న దర్శనం ఘనంగా బ్రాహ్మణ ఆశీర్వచన. నిర్వహించారు అనంతరం ఆయన మాట్లాడుతూ. మున్నూరు కాపు ఎమ్మెల్యేలకు మంత్రి పదవి కేటాయించాలని . తీర్మానించారు . మున్నూరు కాపులకు అందుబాటులో ఉంటానని ప్రతి ఒక్కరూకి నన్ను కలువచ్చని నా వంతు సహకారం అందిస్తానని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో నర్సంపేట్ డివిజన్ కోఆర్డినేటర్. నాగి శెట్టి ప్రసాద్. నర్సంపేట మండల కోఆర్డినేటర్ కదారి కుమార్ స్వామి. నల్లబెల్లి మండల పార్టీ అధ్యక్షుడు. కస్తూరి రవీందర్. నెక్కొండ మండల పార్టీ అధ్యక్షుడు మాదాసి రవి.. బండి రమేష్.. ముస్కు రాజేందర్. దోనాల రవికుమార్. శీలం రమేష్ తదితరులు పాల్గొన్నారు .

## ఎరువుల దుకాణాల్లో టాస్క్ ఫోర్స్ తనిఖీలు



**బిమిని, జూలై 26, (జనంసాక్షి):** బిమిని మండలంలోని ఎరువుల దుకాణాల్లో శని వారం టాస్క్ ఫోర్స్ టీం సభ్యులు తనిఖీలు చేపట్టారు. ఎరువుల దుకాణాల్లోని నిల్వలు, అమ్మకం వివరాలను పరిశీలించారు. ఈసందర్భంగా టీం సభ్యులు మాట్లాడుతూ వ్యవసాయేతర అవసరాలకు యూరియా విక్రయించ వద్దని ఆదేశించారు. యూరియా బ్లాక్ మార్కెట్ కు తరలించినా, యూరియా నిల్వల్లో అవకతవకలకు పాల్పడ్డా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి దుకాణం ముందు స్టాక్ వివరాలు, ధరల పట్టిక ఖచ్చితంగా ఉంచాలన్నారు. యూరియా సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని, ఏమైనా సమస్యలు ఉంటే అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. తనిఖీల్లో టాస్క్ ఫోర్స్ టీం సభ్యులు తహసీల్దార్ బిక్కర్ణ దాస్, మండల వ్యవసాయ అధికారిణి యమునా దుర్గ, ఎస్సై విజయ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## వార సంతలో వసతులు కల్పించాలి



**బెల్లంపల్లి, జులై 26, (జనంసాక్షి):** బెల్లంపల్లి నియోజకవర్గం తాండూర్ మండల కేంద్రంలోని వారసంతలో వసతులు కల్పించాలని సిపిఐ జిల్లా సమితి సభ్యుడు కొండు బానేష్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కొత్తపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ప్రతి శనివారం జరుగు వారసంతలు కనీస సౌకర్యాలు కల్పించడంలో అధికారులు విఫలమవుతున్నారని అన్నారు. ఈ వారసంతకు మంచిర్యాల జిల్లా నుంచే కాకుండా కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా నుండి కూడా వేలాది మంది వచ్చి పోతుంటారన్నారు. వారసంతలో షెడ్లు, గద్దెలు నిర్మించక పోవడంతో ప్రతి శనివారం నేలపైనే వ్యాపారం సాగిస్తున్నారని, కురుస్తున్న వర్షాలకు అంతా బురద మయంగా మారి కొనుగోలుదారులు, వ్యాపారులు చాలా ఇబ్బంది పడుతున్నారని అన్నారు. వారసంతలో అడుగు తీసి అడుగు వేయలేని పరిస్థితి ఉందని అన్నారు. మూత్రశాలలు, మరుగుదొడ్లు నిర్మించి వాడకంలో ఉంచాలని అన్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి సౌకర్యాలు కల్పించాలని కోరారు.

## ఘనంగా బుగులు వెంకటేశ్వరస్వామి వార కళ్యాణం



**స్టేషన్ ఘన్పూర్, జూలై 26 (జనంసాక్షి) :** చిల్పూర్ మండల కేంద్రంలోని చిల్పూర్ గుట్ట శ్రీ బుగులు వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం రోజును పురస్కరించుకొని శ్రీ స్వామి వారి వార కళ్యాణము వేద మంత్రోచరణలతో అర్చకులు వైభవంగా నిర్వహించారు. వివిధ గ్రామాల నుండి పట్టణాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.అదేవిధంగా ధర్మసాగర్ వాస్తవ్యులు బొల్లం కృష్ణ -సరిత,దివ్య,శ్రావ్య (దేవస్థానదేవామెన్) శ్రీ స్వామి వారికి 1,10,000 విలువగల సుమారుగా 873 గ్రాముల వెండి కిరీటము మొక్కు బడిగా సమర్పించుకున్నారు.ఈకార్యక్రమంలో దేవాల య చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, ధర్మకర్తల మండలి సభ్యులు వేముల వెంకటేశ్వర్లు,గోలి రాజ శేఖర్, గంగొ ని రమేష్, ఆలయ ఈవో బి లక్ష్మీప్రసన్న, జూనియర్ అసిస్టెంట్ కె మోహన్, ప్రధాన అర్చకుడు బ్రాహ్మణపల్లి రవీందర్ శర్మ, అర్చకులు సౌమిత్రి శ్రీరంగాచార్యులు, కృష్ణమాచార్యులు, రికార్డ్ అసిస్టెంట్ వీరన్న, ఆల య సిబ్బంది విశాల్,కృష్ణా, మహేష్, రాజశేఖర్, అన్నప్రసాద దాతలు నార గోని సరేష్ కుమార్ - సుజని, వివిధ గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

# తాటి ప్రమాద బాధితులకు 10 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియో ఇవ్వాలి

◆ **తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బూడిద గోపి**



**జనగామ ప్రతినిధి, జూలై26(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికలకు ముందు కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి గీత కార్మికులకు చనిపోయిన శాశ్వత వికలాంగులకు 10 లక్షల రూపాయలు ఇస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం తక్షణం ప్రభుత్వం ఏర్పాటైన నుండి నేటి వరకు తాటి ప్రమాదాలకు గురై మరణించిన శాశ్వత వికలాంగులైన బాధ్యత కుటుంబాలకు 10 లక్షల రూపాయల ఎక్స్గ్రేషన్ ఇచ్చి హామీ నిలబెట్టుకోవాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బూడిద గోపి డిమాండ్ చేశారు.ఈరోజు కల్లు గీత కార్మిక సంఘం సిద్దిపేట జిల్లా కార్యదర్శి చేర్యాల పట్టణ అధ్యక్షులు గుడాల గణేష్ పట్టణ కార్యదర్శి పర్చిమట్ల రాములు ఆధ్వర్యంలో ఇటీవల కాలంలో చేర్యాల పట్టణంలో తాటి ప్రమాదానికి గురైన బురగోని శ్రీనివాస్ ఇంటికి వెళ్లి వారిని పరామర్శించడం జరిగింది.వారి ఇంటి వద్ద దీన స్థితిని చూసి వారి వెంట వచ్చిన వారందరూ తీవ్రమైన ఆవేదనకు గురి కావడం జరిగింది.గత నెల 15వ తేదీన తాటి ప్రమాదానికి గురై తీవ్రమైన గాయాలయి పక్కటి ఎముకలు విరిగి ఊపిరితిత్తులకు గుచ్చుకొని అలాగే వెన్నుముక పూర్తిగా డ్యామేజ్ అయ్యి హైదరాబాదులోని నిమ్స్ హాస్పటల్లో వైద్యం చేయించుకుని ఆపరేషన్ పూర్తికాక చేతిలో డబ్బులు లేక దీనస్థితిలో మంచానికే పరిమితమై అవస్థ పడుతున్న వారిని చూసి పరామర్శించి ఆవేదన వ్యక్తం చేశారు.సందర్భంగా బూడిది గోపి మాట్లాడుతూ బురగోని శ్రీనివాస్కు ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు ఉండడానికి నిల్వ నీడ కూడా లేదని తక్షణం కాంగ్రెస్ సర్కార్ ఇందిరమ్మ ఇంటి రుణం మంజూరు చేసి ప్రత్యేకమైన చొరవ తీసుకొని ప్రభుత్వమే పూర్తిగా నిర్మాణం చేసి ఇవ్వాలని అలాగే తక్షణం మెరుగైన వైద్యం అందించడం కోసం కృషి చేయాలని తక్షణం 10 లక్షల రూపాయల ఎక్స్గ్రేషన్ కూడా అందించి బాధితుని కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.దీనితోపాటు కల్లుగీత కార్మిక సంఘం సీనియర్ నాయకులు కూరెల్లి యాదగిరి కుమారుడు కూరెల్లి తిరుపతి కామెర్ల వ్యాధితో తీవ్రమైన లివర్ ఇన్ఫెక్షన్ తో బాధపడుతూ చావు బతుకుల మధ్య ఉన్నాడు వారిని ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి వారి పిల్లల ఉన్నత చదువులకు అలాగే కుటుంబ పోషణకు పెద్దదిక్కు శ్రీనివాసు తీవ్ర అనారోగ్యంతో మరణించే పరిస్థితులు ఉన్నాయని అందుకోసం వారి కుటుంబాన్ని అన్ని విధాలా ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ సొసైటీ అధ్యక్షులు పచిమట్ల సిద్ధిరాములు సీనియర్ నాయకులు పచిమట్ల వెంకటయ్య గుడాల రాజయ్య పచ్చిమట్ల కృష్ణమూర్తి నేరెళ్ల నరేష్ బండి శ్రీనివాస్ పచ్చిమట్ల మహేందర్ బురగోని పెద్ద శ్రీనివాస్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలోనే రైతుల అభివృద్ధి

◆ **నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్**



**చెన్నారావుపేట, జూలై 26(జనంసాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే రైతులు అభివృద్ధి చెందుతున్నారని నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని లింగాపురం గ్రామంలోని రైతులకు నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి సహకారంతో మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్, లింగాపురం మాజీ సర్పంచ్ తప్పెట రమేష్ ఆధ్వర్యంలో సిగ్నెట్ కంపెనీ నుండి రూ. 13 లక్షల విలువైన బిందు సేద్యం (డ్రిప్‌సిస్టం) పరికరాలను 12 మంది రైతులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గత ప్రభుత్వంలో రైతులకు డ్రిప్ సిస్టం సబ్సిడీ అందక ఇబ్బందులు పడ్డారని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని అన్ని వర్గాల రైతులకు సబ్సిడీ ద్వారా డ్రిప్ అందిస్తున్నామని అన్నారు. బిందు సేద్యంతో వ్యవసాయం లాభసాటిగా ఉంటుందని బిందుసేద్యం ద్వారా వ్యవసాయం చేయడం వలన 30-50 శాతం నీటిని ఆదా చేసుకోవచ్చని మొక్కలకు అవసరమైన నీరు, పోషకాలు నేరుగా వేర్ల వద్ద అందడం వలన కలుపు మొక్కల పెరుగుదల తగ్గి మొక్కలకు వ్యాధులు వచ్చే అవకాశం తగ్గుతుందన్నారు. నీటిని పొదుపుగా ఉపయోగించడం వలన రైతులకు తక్కువ శ్రమ, సమయం, డబ్బు ఆదా అవుతుందని పంట దిగుబడి పెరుగుతుందని అన్నారు. ఉద్యానవన అధికారి తరుణ్ మాట్లాడుతూ డ్రిప్ సిస్టం ద్వారా రైతులకు చాలా ఉపయోగాలు ఉన్నాయని పంటల సంరక్షణలో రైతులు నీటిని పొదుపుగా వాడుకొని తక్కువ ఖర్చుతో ఎక్కువ పంటలను పండించి అధిక ఆదాయం పొందవచ్చని డ్రిప్ సిస్టం వాడకంలో తగిన జాగ్రత్తలు తీసుకొవడం వలన రైతులకు మేలు జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట కాంగ్రెస్ మండల అధ్యక్షులు కత్తి కిరణ్, మాజీ వైస్ ఎంపీపీ పురం రాంబాబు, మాజీ ఉప సర్పంచ్ తప్పెట స్వామి, సీనియర్ నాయకులు ఎలుగోయ అశోక్, గోపతి కొమురయ్య, భూషణబోయిన ఐలయ్య, సిగ్నెట్ సంస్థ డిసిఓ చారీ, డీలర్ రాజు, రైతులు రాజబోయిన కుమారస్వామి, తప్పెట సూరయ్య, మామిండ్ల రాజు, చేలగోల రాజు, కడిదెల రాజకుమార్, మూగల కమలాకర్, గుగులోతు నర్సయ్య, గుగులోతు భద్రు, రెడ్డబోయిన చంద్రమౌళి, ముత్యాల మల్లయ్య, రాజబోయిన రాజు, పాల్గొన్నారు.

# ఆరున్నర కిలోల గంజాయి పట్టివేత

◆ **ఎస్ఐ అడవి ముత్తారం పి.మహేందర్ కుమార్**



**మహా ముత్తారం జులై 26 (జనంసాక్షి) :** మండలంలో గంజాయి పై నిగా ఉంచి పక్క సమాచారంతో ఎస్ఐపి మహేందర్ కుమార్ పట్టుకున్నారు. శనివారం ఎస్సై మహేందర్ కుమార్ కథనం ప్రకారం మండలంలోని స్తంభంపల్లి (పి,పి) గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు ఒడిశాకు వెళ్లి అక్కడ మారుమూల ప్రాంతాల నుండి గంజాయిని కొనుగోలు చేసి దానిని కరీంనగర్ హనుమకొండ ప్రాంతాల్లో గంజాయి సేవించే యువకులకు అధిక ధరలకు అమ్మి వచ్చిన డబ్బులతో జల్సాలు చేసుకుందామనే ఉద్దేశంతో ఒడిస్సా నుండి బయలుదేరి కరీంనగర్ కు వెళ్లే క్రమంలో మహా ముత్తారం మండలం దోబ్బలపాడు తెలంగాణ మోడల్ స్కూల్ సమీపంలోని అలుగు వాగు బ్రిడ్జి వద్ద పక్కా సమాచారంతో ఎస్ఐ పి మహేందర్ కుమార్ తన సిబ్బందితోపాటు వెళ్లి పట్టుకున్నారు.స్తంభంపల్లి పి పి గ్రామానికి చెందిన లోకహరిప్రసాద్ తండ్రి దుర్గయ్య వయసు (19) సంవత్సరాలు కులం ఎస్సీ నేతకాని మరియు జనగాం అంజి కుమార్ తండ్రి బాపు వయసు (18) సంవత్సరాలు ఎస్సీ నేతకాని అను ఇరువురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 1,30,000 విలువగల ఆరున్నర కిలోల గంజాయిని స్వాధీరపరచుకున్నట్లు తెలుపుతూ, వారి వద్ద నుండి యమహా ఎమ్ టి బైక్ను స్వాధీనపరచుకొని వారి ఇరువురుని జ్యుడీషియల్ రిమాండ్ నిమిత్తం అరెస్టు చేసి కోర్టుకు అంతా మని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై పి మహేందర్ కుమార్ మాట్లాడుతూ మండలంలో గంజాయి సేవించే యువకుల అందరి పైన వారి వారి దినచర్యలపైన పూర్తి నిఘా ఉంచబడిందని ఈ విధంగా ఎవరైనా గంజాయిని అక్రమ రవాణా చేసిన సేవించిన వారిని గుర్తించడం కొరకు ప్రత్యేక టీం ఏర్పాటు చేశామని అన్నారు. మండలంలోని గంజాయితో ఏ రకమైన సంబంధం ఉన్న యువకులు దానికి పూర్తిగా దూరంగా ఉండాలని యువకులకు ఈ సందర్భంగా హెచ్చరించారు. పట్టుకున్న వారిలో పోలీస్ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

## కాకతీయ విశ్వవిద్యాలయంలో కార్గిల్ విజయ్ దివస్



**వరంగల్ ఎంజీఎం, జూలై 26(జనంసాక్షి):** కాకతీయ విశ్వవిద్యాలయంలో 10వ తెలంగాణ బెటాలియన్ ఎన్‌సిసి వరంగల్ గ్రూప్ ఆధ్వర్యంలో పది రోజుల క్యాంప్‌లో మూడో రోజు లికార్గిల్ విజయ్ దివస్‌లిలి నిర్వహించినట్లు క్యాంప్ కమాండెంట్ కల్నల్ ఎస్ఎస్ రామదురై తెలిపారు. కార్గిల్ ప్రపంచానికి మన ఆర్మీ శక్తీ తెలిపారు ఆర్మీ ప్రతిభా వలన 1999 జూలై 26 న టైగర్ హిల్స్ పై మన దేశ జాతీయ జెండాను ఎగురవేశారు. ఆ విజయం సాధించిన దినం ఈరోజు అని రామదురై తెలిపారు. ఈ కార్యక్రమంలో లెఫ్టినెంట్ కల్నల్ రవి సునారే, కెప్టెన్ డాక్టర్ పి సతీష్ , కెప్టెన్ డాక్టర్ ఎం సదానందం, జై రామ్ సింగ్, చీఫ్ ఆఫీసర్ రవీందర్, సౌరస్య, అజీత్ కదం, సందీప్, సుతారి, సందీప్ పవార్,గణేష్, రాధాకృష్ణ, రాజమాణిక్యం, జీవన్, సంధ్య కళ్యాణి, సూపర్నెంట్ అరుణ, కుమారస్వామి, సతీష్ , నిక్లేష్, పాల్గొన్నారు.

## మరిపెడ హైస్కూల్లో గ్రంథాలయ బలోపేతంపై శిక్షణ



**మరిపెడ జూలై 26 (జనంసాక్షి):** మరిపెడ ఉన్నత పాఠశాలలో ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు గ్రంథాలయ బలోపేతం అంశంపై శనివారం మరిపెడ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అనంతరావు అధ్యక్షతన శిక్షణ కార్యక్రమము జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ శిక్షణ కార్యక్రమంలో గ్రంథాలయం బలోపేతం కోసం ఉపాధ్యాయులందరూ కృషి చేయాలని కోరారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన మరిపెడ మండల విద్యాశాఖ అధికారిని గాదె అనితాదేవి మాట్లాడుతూ విద్యార్థులకు గ్రంథాలయం అందుబాటులో ఉండేలాగా చూడాలని అన్నారు. పాఠశాలలో లైబ్రరీ నిర్వహణ ప్రణాళిక ప్రకారం ప్రతిరోజు నిర్వహించాలన్నారు. గ్రంథాలయం ద్వారా పిల్లల్లో పఠన సామర్థ్యం పెరిగి, అభ్యసన సామర్థ్యాలు పెంపొందించబడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు బయగాని రామ్మోహన్, రిసోర్స్ పర్సన్‌లు కె. వెంకటేశ్వర్లు వి. రామకృష్ణ, క్లస్టర్ రిసోర్స్ పర్సన్ ఎల్. రమేష్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఏసీరెడ్డి వర్ధంతి సభ కరపత్రం ఆవిష్కరణ



**పాలకుర్తి, జూలై 26(జనంసాక్షి) :** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు జనగాం మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ ఏసీరెడ్డి నర్సింహారెడ్డి 34వ వర్ధంతి సభ కరపత్రాన్ని శనివారం సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా నాయకుడు చిట్యాల సోమన్న మాట్లాడుతూ ఈ నెల 28న జనగాం జిల్లా కేంద్రంలోని సాయిరాం ఫంక్షన్ హాలులో ఏసీరెడ్డి నర్సింహారెడ్డి వర్ధంతి సభ నిర్వహించ నున్నట్లు తెలిపారు. ఈ మహాసభకు సీపీఎం రాష్ట్ర నాయకులు హాజరవుతున్నట్లు తెలిపారు. జిల్లా నలుమూలల నుంచి పార్టీ శ్రేణులు, ఏసీరెడ్డి అభిమానులు హాజరుకావాలని కోరారు.ఈ కార్యక్రమంలో సోమ అశోక్ బాబు, మాసంపల్లి నాగయ్య, ఏదునూరి మదార్, భూమ వెంకన్న, గుండె వేణు, పగిడిపాల శేఖర్, వీరస్వామి, వెంకన్న ఉన్నారు.

### ఇందిరమ్మ ఇండ్ల
## నిర్మాణాలను త్వరగా పూర్తి చేసుకోండి

- మున్సిపల్ కమిషనర్ రాజేందం



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో జూలై 26 (జనంసాక్షి):** ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు త్వరిత గతిన ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ఏ .రాజేందర్ కోరారు. శనివారం కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మున్సిపాలిటీలో కొత్తగా మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఇండ్లకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సకాలంలో ఇడ్ల నిర్మాణాలు పూర్తి చేసుకొని, దశలవారీగా బిల్లులు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఏల్పుల రాజేందర్ వెంట మున్సిపల్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## సిఎంఆర్ ఎఫ్ చెక్కులను పంపిణీ

- బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి



**నిర్మల్ బ్యూరో, జూలై 26,(జనంసాక్షి):** నిర్మల్ నియోజకవర్గంలోని నిర్మల్, నిర్మల్ రూరల్, సోన్, మామడ, లక్ష్మణచందా, సారంగాపూర్, దిలవార్ పూర్, నర్సాపూర్ మండలాలకు చెందిన 52 మంది లబ్ధిదారులకు రూ. 12,50,000/- (పన్నెండు లక్షల యాభైవేల రూపాయల) చెక్కులను బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, నిర్మల్ మండల పరిషత్ మాజీ అధ్యక్షులు వి సత్యనారాయణ గౌడ్, మండల అధ్యక్షులు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### మానవత్వం చాటుకున్న మాజీ ఎంపీటీసీ దంపతులు



**కోటపలి,జులై26(జనంసాక్షి) :** మండలం ఎదులబంధం గ్రామంలో ఆదివాసీ నాయకపోడ్ కులానికి చెందిన నిరుపేద కుటుంబం నికి చెందిన కుందరపు సమ్మక్క ఇటీవల మంచిర్యాల హాస్పిటల్ లోని ఆపరేషన్ అయింది వారికి జేక శేఖర్ సునీత దంపతులు హాస్పిటల్ కు వెళ్ళి 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ రాష్ట్ర నాయకులు చెడంక మాంతయ్య పాల్గొనడం జరిగింది.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



**స్టేషన్ ఘన్పూర్, జూలై 26 (జనంసాక్షి ) :** మండలంలోని పాంనూరు గ్రామంలో తాళ్ళపెల్లి అశోక్ బాబు కుటుంబానికి కొద్ది రోజుల క్రితం కులవృత్తిలో భాగంగా తాడు చెట్టు ఎక్కుతుంటే ప్రమాదవశాత్తూ కింద పడి ఆస్పత్రిలో చికిత్స పొంది ఇటీవల మృతి చెందడం జరిగింది. శనివారం మృతుడు తాళ్ళపెల్లి అశోక్ బాబు కుమారుడు తాళ్ళపెల్లి నరేందర్ ను అతని మిత్రులు పరామర్శించి వారికి ఆర్థిక సాయంగా 6500 ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మిత్రులు వంగ శ్రీనివాస్, గట్టు నవీన్, బత్తిని రాజు (ఒగ్గయ్య), బండ రాజేందర్, బత్తిని చిన్న, పొన్న అమర్, కోట వాసు, బత్తిని సుధాకర్, తాళ్ళపెల్లి అబ్బాస్, కోట కిరణ్, చెరుకు స్వామి,తాళ్ళపెల్లి ప్రేమ్, ఎండి సలీం పాల్గొన్నారు.

# పద్మశాలీలు రాజకీయాల్లో కీలక పాత్ర పోషించాలి



**జైపూర్, జూలై 26 (జనంసాక్షి):** సామాజిక, ఆర్థికంగా ఎదుగుతున్న పద్మశాలీ వర్గం ఇప్పుడు రాజకీయాల్లోనూ తమ ముద్ర వేయాల్సిన సమయం ఆసన్నమైందని అఖిల భారత పద్మశాలి సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు బాపు అన్నారు.మంచిర్యాల జిల్లా జైపూర్ మండల కేంద్రంలో ఆదివారం జరిగిన మండల స్థాయి సమావేశంలో నూతన పద్మశాలి మండల కమిటీని ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో మండలానికి చెందిన వివిధ గ్రామాల పద్మశాలీ కులస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చురుకైన చర్చల నడుమ నూతన కమిటీ ఎన్నుకోబడింది.గౌరవ అధ్యక్షులుగా కర్నె భూమన్న మండల పద్మాశాలి సంఘము అధ్యక్షులుగా వేముల మల్లేష్ ప్రధాన కార్యదర్శిగా దుష్ట భూమన్న అవినాష్ ఉపాధ్యక్షులుగాబొద్దున శంకర్ కొత్తపల్లి తిరుపతి ఇప్పలపల్లి రాజుఅడిచర్ల రాజయ్య కోశాధికారి బల్ల రమేశ్,ర కార్యదర్శి,లుగా దుస్స భాస్కర్బొద్దుల రాజన్న కర్నె మల్లేష్ కార్యవర్గ సభ్యులుగా పలుఆవిడపు గణేష్ గ్రామాల ప్రతినిధులు నియమితులయ్యరు .ఈ సందర్భంగా మాట్లాడిన జిల్లా అధ్యక్షుడు బాపు మాట్లాడుతూ, “పద్మశాలీలు చారిత్రకంగా భారత దేశ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషించారు. వృత్తిపరంగా, విద్యా రంగంలో, వ్యాపారాలలో స్ఫూర్తి దాయకంగా ఎదిగారు. కానీ రాజకీయ ప్రాతినిధ్యం లోపించటం వల్ల సమాజం మొత్తానికి అన్యాయం జరుగుతోంది. ఇకనైనా చైతన్యంతో ముందుకు రావాల్సిన అవసరం ఏర్పడిందని అన్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పద్మశాలీ వర్గానికి చెందిన యువత, సామాజికంగా విశ్వసనీయత కలిగిన నాయకులు సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ, వార్డ్ మెంబర్ పదవుల కోసం పోటీ చేసి గెలిచి ప్రజలకు సేవ చేయాలని పిలుపునిచ్చారు. వర్గం రాజకీయంగా ఎదగాలంటే సంఘటితంగా ఉండటం ముఖ్యమని. పార్టీలు మారవచ్చు కానీ వర్గ బలాన్ని నిరూపించాల్సిన అవసరం ఏ పార్టీ అయినా గుర్తించాలని పద్మశాలీలకు ఉన్న మేధా సామర్థ్యం, నైతిక విలువలు రాజకీయాల్లో కొత్త శక్తిగా మారగలవని అందుకే ప్రతి ఒక్కరు ముందుకు రావాలి,” అని బాపు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండలంలోని పలువురు పెద్దలు, యువత, మహిళలు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు జైపూర్ మండల పద్మశాలి నాయకులను అభినందిస్తూ పలువురు నేతలు అభిప్రాయాలు వ్యక్తం చేశారు.ఈ సందర్బంగా నూతన కమిటీని శాలువాలతో సన్మానం చేసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శివ్వారం సర్పంచ్ ఆవిడపు గణేష్ జైపూర్ పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షులు కర్ణ భూమన్న సభ్యులు మల్లేష్ డాక్టర్ శంకర్ ఇప్పలపల్లి రాజు రమేశ్ పాల్గొన్నారు.

# ఆర్కే 5 గనిపై బిఎంఎస్ ద్వార సమావేశం



**శ్రీరాంపూర్(జనంసాక్షి):** ఏరియాలోని సింగరేణి ఆర్కే 5 గని పై సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య,ప్రధానకార్యదర్శి యతిపతి సారంగపాణి పాల్గొనగ ఏరియా ఉపాధ్యక్షుడు నాతాడి శ్రీధర్ రెడ్డి అధ్యక్షతన ద్వార సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బొగ్గు పరిశ్రమ పరిరక్షణ,కార్మిక హక్కుల సంరక్షణ లక్ష్యంగా చేపట్టిన దేశవ్యాప్త ఆందోళన కార్యక్రమాలు,ఉద్యమాలను సింగరేణి కార్మికులు భాగస్వామ్యం కావాలని విజ్ఞప్తి చేసినారు,గతంలో 1.3 లక్షల ఉద్యోగులతో 30 మిలియన్ టన్నుల ఉత్పత్తి జరిగిందని ప్రస్తుతం 39వేల ఉద్యోగులతో 70 మిలియన్ టన్నుల ఉత్పత్తి జరుగుతోందని, కోల్ఇండియాలో 6.5లక్షల ఉద్యోగులు ఉండగా ప్రస్తుతం 2లక్షల ఉద్యోగులతో 800 మిలియన్ టన్నులు ఉత్పత్తి చేస్తున్నారన్నారన్నారు.ఉత్పత్తిలో పెరుగుదల గణనీయంగా పెరిగిందని, ఉద్యోగుల సంఖ్య భారీగా తగ్గిందని తెలిపినారు.శాశ్వత ఉద్యోగుల సంఖ్య తగ్గుతూ,తక్కువ వేతనం,భద్రత లేని పరిస్థితుల్లో కాంట్రాక్ట్ కార్మికులను వినియోగిస్తున్నారని వారికి కనీస వేతనాలు,సురక్షిత పని వాతావరణం,వైద్య సదుపాయాలు,నివాస క్వార్టర్లు లేవన్నారు.సింగరేణిలో కోల్ ఇండియా మాదిరిగా హై పవర్ కమిటీ వేతనాలు ఇప్పటికీ అమలు కాలేదని వెంటనే అమలు చేయుటకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసినారు.సింగరేణిలో రాజకీయ జోక్యం విచ్చలవిడిగా పెరిగి సంస్థలో పరిపాలన విభాగం గాడి తప్పిందని రాజకీయ జోక్యం తగ్గించుకోవాలని విజ్ఞప్తి చేసినారు. ట్రాన్స్కోజెన్కో సంస్థల నుండి బకాయిలు గత ప్రభుత్వ హయాంలో రూ.26 వేల కోట్లు బకాయిలు ఉండగా,ప్రస్తుత ప్రభుత్వం హయాంలో ఆ మొత్తం రూ.39,661.57 కోట్లకి పెరిగిందని,విద్యుత్,బొగ్గుబకాయలు చెల్లించుటకు యాజమాన్యం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసినారు.అఖిల భారతీయ ఖదాన్ మజ్దూర్ సంఘ్ వర్కింగ్ కమిటీ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించి ఉద్యోగ భద్రత,బొగ్గు పరిశ్రమల భవిష్యత్తు,సాంకేతిక సామర్థ్యం పరిరక్షణ కోసం కార్మికులు,ప్రజలతో కలసి ఒక ఉద్యమ కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు నిర్ణయం తీసుకుందని తెలిపినారు. డిమాండ్ల పరిష్కారం కొరకు జాతీయ ఆందోళన కార్యక్రమాలలో సింగరేణి కార్మికులు భాగస్వామి కావాలని పిలుపునిచ్చినారు.ఈ సమావేశంలో సెంట్రల్ సెక్రెటరీ మాదాసు రవీందర్,సెంట్రల్ ట్రెజరర్ ఆకుల హరి, శ్రీరాంపూర్ ఏరియా కార్యదర్శి రాగం రాజేందర్,ట్రెజరర్ గూడ శ్రీకాంత్,జాయింట్ సెక్రెటరీ మేకల స్వామి,కట్కూరి సతీష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ గోళ్ళ మహేందర్,ఆర్కే 5 ఫిట్ సెక్రెటరీ రామకృష్ణ,అసిస్టెంట్ ఫిట్ సెక్రెటరీ చంద్రశేఖర్, టి కిరణ్ కుమార్,కుంట రాజు,పాగిడి శ్రీకాంత్,చల్ల ప్రశాంత్, బుర్ర అరుణ్ గౌడ్ పాల్గొన్నారు.

## అర్హులందరికీ రేషన్ కార్డులు అందిస్తున్న ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానిదే



**సారంగాపూర్,జులై26(జనంసాక్షి) :** రాష్ట్రంలో అర్హులందరికీ రేషన్ కార్డులు అందిస్తూ, సన్న బియ్యాన్ని అందించిన ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి దక్కుతుందని శనివారం నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండల కేంద్రంలో, మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియ కో ఆర్డినేటర్ సాక్ పెల్లి సురేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. కేటీఆర్ ఎల్లారెడ్డిలో మతిస్థిమితం పోయి ప్రజా ప్రభుత్వం పై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 10 లక్షలు ఆరోగ్యశ్రీ, వంటి ఆరు గ్యారంటీలను అమలుపరిచి రేవంత్ రెడ్డి ప్రజల గుండెల్లో నిలిచిపోయారని, కాంగ్రెస్ పార్టీకి , రేవంత్ రెడ్డికి సారంగాపూర్ మండల ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. సోది చెప్పే కేటీఆర్ ఎన్నికల సమయంలో మీరిచ్చిన హామీల్లో దళితులకు మూడు ఎకరాల భూమి, నిరుద్యోగ భృతి, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, రుణమాఫీ, ఇల్లు కట్టుకుంటే ఐదు లక్షలు, లాంటి అనేక పథకాలకు హామీలు ఇచ్చి ప్రజల గొంతు కోసింది మరిచిపోయారా అని పేర్కొన్నారు.

చట్టస భల్లో మహిళలకు ప్రాధాన్యత ఇవ్వక అవమానపరి చింది మీరు కాదా అని చురుకలు అంటించారు.

బీసీ వర్గానికి మీ ప్రభుత్వం గొర్రెలు బర్రెలు పంపిణీ చేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు ప్రయత్నాలు

కొనసాగిస్తుందని, బీసీలకు అధికారాన్ని ఇచ్చే ఆలోచనలు కాంగ్రెస్ ఉంటే, గొర్రెలు బర్రెలు ఇచ్చి అధికారాన్ని మాత్రం దొరలు దక్కించుకున్నారు. అధికారం పోయి, మతిభ్రమించి మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

## బాలుడి అప్పగింత




**ఖానాపూర్ జూలై 26 (జనంసాక్షి) :**లక్ష్మణచాంద మండలంలోని నర్సాపూర్ (డబ్ల్యూ) గ్రామానికి చెందిన పదవ తరగతి చదువుతున్న బాలుడు కస్తూరి రితేష్ ను కుటుంబ సభ్యులకు పోలీసులు అప్పగించారు. వివరాల్లోకి వెళితే... బాలుడు నిర్మల్ రూరల్ మండలంలోని సిర్గాపూర్ పరిధిలోని ప్రైవేట్ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్నాడు. హెూమ్ సిక్ సెలవుల నిమిత్తం ఇంటికి వచ్చి తిరిగి పాఠశాలకు వెళుతున్నానని చెప్పి పాఠశాలకు వెళ్లలేక మండలంలోని తర్లపాడు గ్రామ శివారులో బిక్కుబిక్కుమంటూ కనిపించడంతో స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన పోలీసులు బాలుడిని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో బాలుడి తల్లి రావడంతో ఆమెకు అప్పగించారు. బాలుడిని వెంటనే స్పందించి పోలీసు స్టేషన్‌కు తీసుకు వచ్చి కుటుంబ సభ్యులకు అప్పగించిన వారిలో పెట్రో కార్ సిబ్బంది శ్యామ్ రావు, సుధీర్ కుమార్, ఉన్నారు.

# తల్లిదండ్రులకు గౌరవం.. పిల్లలకు మార్గదర్శనం

- జూలై 4వ ఆదివారం జాతీయ తల్లిదండ్రుల దినోత్సవం



**హైదరాబాద్ జూలై 26(జనంసాక్షి):** తల్లిందండ్రులు తమ పిల్లలపై చూయించే ప్రేమ ఆప్యాయతలు, వాళ్ళ పెంపకం, బాధ్యత పట్ల చేసే నిస్వార్థమైన సేవ లను, త్యాగాలను మననం చేసుకోవడం, గౌరవించడం, ప్రతిసంవత్సరం జులైలో వచ్చే నాల్గవ ఆదివా రాని పండుగలా జరుపుకుంటారు. పిల్లల పెంపక ంలో తల్లిదండ్రుల పాత్ర అద్భుతం, వాళ్ళు చేసే త్యాగాలు వెలకట్టలేనివి. నేటి యువతరం వాళ్ళ తల్లి దండ్రులు పడే కష్టాలను అర్థం చేసుకొని, బాధ్యతగా మసులుకోవడమే వాళ్ళ తల్లిదండ్రులకు ఇచ్చే అద్భుతమైన బహుమానం .తల్లిదండ్రులు తమ పిల్లల కోసం చేసే త్యాగాలకు, చూపించే ప్రేమకు, సంరక్ష ణకు గుర్తుగా ఈ రోజును జరుపుకుంటారు.పిల్లలు తమ తల్లి దండ్రుల పెంపకం పట్ల కృతజ్ఞతను, ప్రేమ ను వ్యక్తపరుస్తూ, గౌరవం ఇచ్చే ఒక్కరోజే వాళ్ళ ఆశలకు అతిపెద్ద ఉతేజాన్ని కలిగిస్తుంది. తల్లిదండ్రు లు పిల్లల జీవితాలను తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తారు, చాలా మంది పిల్లల జీవితాల్లో ఇంకా అతి ముఖ్యమైన వ్యక్తులు వారి తల్లి దండ్రులే అవుతారు. సాధారణ సమాజంలోకి ప్రవేశించడం కోసం మీరు వెచ్చించిన సమయం, కృషి, ప్రేమకు కృతజ్ఞత తెలియజేయాల్సిన బాధ్యత పిల్లలపై ఉన్నది. యువతరం తెలుసుకోవలసిన ఈ రోజు జ్ఞాపకం పెట్టుకొని ఆలోచిస్తే, తల్లిదండ్రులు ఎదుర్కొనే సమస్యలు, కష్టాలు కళ్ళముందు కదలాడుతాయి. ఇది మీ రక్త తల్లి దండ్రులైనా, లేదా మీ జీవితంలో వారు పోషించిన పాత్ర కారణంగా మీరు మీ తల్లిదండ్రులుగా భావించే వారైనా, అది పట్టింపు లేదు. మీ జీవితాంతం మీకు అండగా నిలిచారని, మిమ్మల్ని జాగ్రత్తగా చూసుకు న్నారని మీరు ఈ రోజు ఉన్న వ్యక్తిగా మారడానికి మీకు సహాయం చేశారని మీరు నమ్మే వ్యక్తి ఇదే. జాతీయ తల్లిదండ్రుల దినోత్సవం అంటే ఇదే, మరియు ప్రపంచవ్యాప్తంగా తల్లిదండ్రులు చేసే ప్రతిదాన్ని గుర్తించడానికి ఇది అందరికి సరైన అవకాశాన్ని అందిస్తుంది. మీ సమయంలో చిన్న మార్పులతో జాతీయ తల్లిదండ్రుల దినోత్సవాన్ని జరు పుకోవడానికి మీ తల్లిదండ్రులతో కొంత సమయం గడపడంలాంటి మెరుగైన మార్గం ఎంచుకోండి. మీరు కలిసి భోజనం చేయడానికి బయటకు వెళ్లవ చ్చు లేదా మీరందరూ ఆనందించే ఒక కార్యక లాపా న్ని చేయడానికి కొంత సమయం గడపండి. . బహు శా మీరు చిన్నప్పుడు మీరందరూ ఆనందించిన సమ యాన్ని మీరు కూడా చేయవచ్చు? జాతీయ తల్లి దండ్రుల దినోత్సవాన్ని ప్రత్యేక రోజుగా మార్చడానికి మీరు ఇబ్బంది పడుతూ డబ్బు ఖర్చు చేయనవసరం లేదు. మీరు మీ తల్లిదండ్రులతో కొంత సమయం గడపాలి మీరు ని ఎంతగా అభినందిస్తున్నారో వారు గ్రహించేలా చేసుకోవడం. తల్లిదండ్రులైనా వాళ్ళు కూడా వారి తల్లిదండ్రులను గౌరవించడం నేర్చుకోవా లి, అది వాళ్ళ పిలల్లకు మార్గదర్శనం అవుతుంది. వృద్దులుగా మారిన తల్లిదండ్రులకు ప్రతి రోజు తల్లి ందండ్రుల దినోత్సవంగా ఉన్నప్పుడే నిజమైన పం డుగ వచ్చినట్టు అవుతుంది ఆ వృద్ధ తల్లిదండ్రులకు.

మంచిమార్పు కోరు కోవాలి తల్లిదండ్రులు, వాళ్ళ పిల్లలకు ఆదర్శం అవుతు ంది. ఆదర్శమైన పరిణితి కలిగి ఉండడమే తల్లిదండ్రు లకు అందించే అద్భుతమైన బహుమానం అవుతుంది. అన్ని విద్యాసంస్థలలో చేరే ప్రతి విద్యార్థికి వారి తల్లిదండ్రు లు పడే కష్టాలను, మనస్సులో దాచుకునే బాధలను విద్యాసంస్థలు విద్యార్థులకు తెలియజేయగలిగితే అద్భు తమైన నవయు వతరం తయారవుతుంది.



**డాక్టర్. వై. సంజీవ కుమార్,**
**ఫౌండర్, ప్రెసిడెంట్, స్కై ఫౌండేషన్**
**9393613555, 9493613555**

# క్రిక్ భాక్స్ క్రికెట్ ప్రారంభోత్సవంలో

## మాజీ మేయర్ జక్క వెంకటరెడ్డి



**బోడుప్పల్ జూలై 26(జనంసాక్షి):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పిఅండ్‌టి కాలనీ హెచ్ డిఎఫ్‌సి బ్యాంక్ వెనకాల క్రిక్ బాక్స్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ  యువతలో క్రీడా స్ఫూర్తిని నూరిపోసేందుకు ఆటలు మానసిక ఉల్లాసానికి ఉపయోగపడతాయని "క్రీడలు వ్యక్తిత్వాన్ని నిర్మించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ముఖ్యంగా టెక్నాలజీ ఆధారిత జీవనశైలిలో యువత క్రీడల పట్ల ఆసక్తి కనబరచడం అభినందనీయం. భాక్స్ క్రికెట్ వంటి పోటీలతో వారి దేహపుష్టికి తోడు, మానసి క ఉల్లాసం కూడా కలుగుతుంది," అని అన్నారు. క్రిక్ బాక్స్‌ఏర్పాటు చేసిన నరేందర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ మాజీ డిప్యూటీ మేయర్ కొత్త కిషోర్ గౌడ్, మేడ్చల్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కొత్త సుశాంత్ గౌడ్, పీర్జాదిగూడ బిఆర్‌ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు పైళ్ల ప్రభాకర్ రెడ్డి,  పాల్గొన్నారు.

# భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ

## మాజీ చైర్మన్  జన్మదిన వేడుకలు



**గణపురం, జులై 26(జనంసాక్షి):** గణపురం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మోతె కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పోలుసాని లక్ష్మీ నరసింహా రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహిం చారు అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బైరగాని కుమార స్వామి గౌడ్, గంజి జన్నయ్య, గొల్లపల్లి మాజీ సర్పంచ్‌తోట మానస శ్రీనివాస్ ,మామిళ్ల సాంబయ్య, హఫీ జ్ మాజీ సీనియర్‌నాయకులు,గ్రామశాఖ అధ్యక్షులు, కార్యకర్తలు  పాల్గొన్నారు.

# కేజీబీవీ నూతన ఎస్ఓగా బాధ్యతలు చేపట్టిన కె.కనకలక్ష్మి



**మహదేవపూర్ జూలై 26 (జనంసాక్షి):** మహాదేవపూర్ మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో శనివారం రోజున నూతన ఎస్ఓగా కే కనకలక్ష్మి బాధ్యతలు చేప ట్టారు. గతంలో పలిమెల మండలంలోని కేజీబీవీలో సీఆర్టీ గా విధులు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో బోధన. ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు

- కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంకాల శేఖర్ రెడ్డి



**ఇబ్రహీంపట్నం, జూలై 26(జనంసాక్షి):** అర్హులైన ప్రతి ఒక్కరికి కొత్త రేషన్ కార్డులపంపిణీ పంపిణీ చేయనున్నట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంకాల శేఖర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎంతోకాలంగా కొత్త రేషన్ కార్డులు పంపిణీ కోసం ప్రజలు ఎదురుచూస్తున్న తరుణంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన అనం తరం ఏడు లక్షలకు పైగా కొత్త రేషన్ కార్డులు కాంగ్రెస్ ప్రభుత్వం అందజేస్తుందని రాష్ట్ర ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న కొత్త రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించడంతో పెద ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికీ ఉన్న కార్డులలో కుటుంబ సభ్యులను జోడిం చడం లాంటి పనులు ఎప్పటికప్పుడు నిరంతర ప్రక్రియ లాగా ప్రభు త్వం ఏర్పరచటం రేషన్ కార్డు పై ప్రతి ఒక్కరికి సన్నబియ్యం అందించడం పట్ల నిరుపేద ప్రజలు హర్షంవ్యక్తం చేస్తున్నారని అన్నారు.

# నస్పూర్ కేజీబివిలో స్పాట్ అడ్మిషన్లు

**నస్పూర్ (జనంసాక్షి):** నస్పూర్ పట్టణంలోని కస్తూరిభ గాంధీ బాలికల విద్యాలయంలో ఈ నెల 28వ తేదీన స్పాట్ అడ్మిషన్లు కల్పిస్తున్నామని కేజీబివి స్పెషల్ ఆఫీసర్ మౌనిక ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్ ఎంపీసి మాధ్యమంలో పది సీట్స్,ఆరవ తగతిలో పది సీట్స్ కలవని అర్హులైన విద్యార్థినిలు 28వ తేదీన జరిగే స్పాట్ అడ్మిషన్లో పాల్గొని అడ్మిషన్లు పొందగలరని తెలిపారు.

# ప్రతి ఇంటిలో మొక్కలు నాటాలి

- బండ్ల గూడెం గ్రామంలో వన మహోత్సవం కార్యక్రమం
- అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్



**జనగామ ప్రతినిధి, జూలై26 (జనంసాక్షి):** లింగాల గణపురం మండలం బండ్లగూడెం గ్రామంలో వన మహోత్సవం కార్యక్రమాన్ని పురస్కరించుకొని అధికారులు స్వయం మహిళా సంఘాల సభ్యులతో కలిసి మొక్కను నాటారు.స్వయం సహాయక సంఘాల మహిళ లందరూ ప్రతి ఇంటికి మొక్కలు పంపిణీ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఇంటికి ఇండ్లలో పెంచుకునే 6 మొక్కలను మహిళలకు అందజేస్తూ అందజేసిన ప్రతి మొక్క నాటే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఒక్క మొక్క కూడా వృధా కానీయరా దన్నారు. పచ్చదనం పెంపుతో పర్యావరణం పరిరక్షింపబడుతుం దని, వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని ప్రతి ఒక్కరికి అవగాహన పరచాలన్నారు. అంతేగాక మొక్కలు పెంచకపోతే ఆక్సిజన్ కొరత ఎదుర్కొంటామని భవిష్యత్ తరాలకు ఇబ్బందులు ఎదురవ్వకుండా అందుకు కావలసిన మొక్కలు విరివిగా నాటాలన్నారు. మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఉద్యమంలో చేపట్టాలని విస్తృత ప్రచారం చేయా లన్నారు. అదనపు కలెక్టర్ వెంట మండల అభివృద్ధి అధికారి స్వయం సహాయక సంఘాల సభ్యులు ఉన్నారు.

# పాడి కౌశిక్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలి



**చేవెళ్ల, జులై 26 (జనంసాక్షి):** సీఎం రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ బక్కరెడ్డి యాదిరెడ్డి డిమాండ్ చేశారు. చేవెళ్ల పోలీస్ స్టేషన్లో కౌశిక్ రెడ్డి పై శనివారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ...సీఎంపై అహంకారంతో చిల్లర, అను చిత వ్యాఖ్యలు చేసిన కౌశిర్రెడ్డిపై చర్యలు తీసుకోవాలన్నారు. రాజకీయంలో, ప్రజా ప్రతినిధి స్థానంలో ఉండి హుందాగా ప్రవర్తించాల్సిన ప్రజా ప్రతినిధులు చౌక బారు మాటలతో దిగజారి పోతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల లీగల్ సెల్ ప్రెసిడెంట్ బి.ఆనంద్, డి.సురేందర్, మహేష్, కరుణాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటి డైరెక్టర్ పాండు యాదవ్ తదితరులు ఉన్నారు.

# విద్యుత్ సమస్యలపై అధికారులకు వినతి



**రాజేంద్రనగర్,జూలై26(జనంసాక్షి):** బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఓంనగర్ కాలనీలో విద్యుత్ సమస్యలు పరిష్క రించాలని ఓం నగర్ కాలనీ అధ్యక్షులు తీగుళ్ల శ్యాములు గౌడ్  ఎస్సీ అధికారి రామ్మోహన్ రావుని కలిసి వినతి పత్రం అందజేసి వివరిం చారు. దానికి వెంటనే స్పందించిన అధికారులు ఓం నగర్ కాలనీలో పర్యటించి సమస్యలను ప్రణాళిక వేశారు.  వర్షాలు తగ్గుముఖం పట్టాక విద్యుత్ సమస్యలన్నీ బాగు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిఈ రత్నాకర్ రావు, ఏడీఈ సత్యనారాయణ ఏఈ మల్లేష్, రాజ్ లైన్ మాన్ కృష్ణ, విష్ణువర్ధన్ రెడ్డి, కాలనీవాసులు లక్ష్మణ్ రమేష్ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# మంద క్రిష్ణ మాదిగను సన్మానించిన

## ఎంఆర్ పిఎస్ నాయకులు



**కూకట్ పల్లి, జులై 26(జనంసాక్షి):** అన్ని వర్గాలపేదల, దళితుల హక్కులకై నిరంతరం అలుపెరుగనిపోరాటం చేసి ఎస్సి వర్గీకరణ సాధించి పద్మశ్రీ పురస్కారానికి అర్హుడై రాష్ట్రపతి చేతులు మీదుగా అవా ర్డు అందుకున్న మంద క్రిష్ణ మాదిగ ను ఎంఆర్‌పిఎస్ మాజీ యూత్ లీడర్ బుల్లెట్ రవి, అర్జున్, సీనియర్ బీసీ నాయకుడు తేల్ల హరికృష్ణతో కలిసిలు ఘనంగా సన్మానించారు. శనివారం బిజెపి సీనియర్ నాయకుడు మాధవరం కాంతారావు బోయన్ పల్లి మల్లారెడ్డి గార్డెన్‌లో నిర్వహించిన అలయ్ బలయ్ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న మంద క్రిష్ణ మాదిగను మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి అంబేద్కర్ విగ్రహం బహుకరించారు. కార్యక్రమంలో నజీర్, రహ మాన్, శంకర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

